

## రాజీవ్ గాంధీకి ఘన నివాళి

**మెదక్, ఆగస్టు 20 (ప్రజా స్వరం) :**

రాజీవ్‌గాంధీ 81వ జయంతి పురస్కరించుకుని మంగళవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హాఫిజ్ మొల్సాబ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీని ఫాదర్ ఆఫ్ డిజిటల్ ఇండియా అని కొనియాడారు. రాజీవ్ గాంధీ దేశంలో కంప్యూటర్ రంగాన్ని పరిచయం చేసి దేశం మొత్తం కంప్యూటీకరణ చేశారన్నారు. అలాగే దేశంలో ఎన్నో సంస్కరణలు చేసి దేశాభివృద్ధికి పాటు పడ్డారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు కృష్ణ, రవి, అశోక్ రెడ్డి, ముజీబ్, సుఫీ, భూపాతియాదవ్, సంజీవ్, రమేష్, ప్రవీణ్, అరవింద్, యాదగిరి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు




**రామాయంపేట, ఆగస్టు 20 (ప్రజా సర్వం) :**

మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ 80వ జయంతి సందర్భంగా స్థానిక మెదక్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్‌కట్ చేసి సంబురాలు నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. రాజీవ్ గాంధీ కృషి వల్లనే నేడు కాంగ్రెస్ పార్టీ దేశంలో పటిష్టంగా ఏర్పడిందన్నారు. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి భారత దేశ అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి, రామ్ చందర్ గౌడ్, విప్లవ్ కుమార్, దాకిస్వామి, బైరం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో పని చేయాలి

## మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

**మెదక్, ఆగస్టు 20 (ప్రజా స్వరం) :**

ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో పని చేయాలని జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆయన నేర సమీక్షా నిర్వహించారు. పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసుల్లో గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే వినాయక పండగకు తీసుకోవాల్సిన చర్యలను గురించి సిబ్బందికి వివరించారు. జిల్లాలో తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిల్లో గల సమస్యాత్మక గ్రామాలను పోలీస్ అధికారులు సందర్శించాలని ట్రబుల్ మాంగర్స్, తరచుగా తగాదాలకు, నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచాలన్నారు. పీస్ కమిటీ మీటింగ్‌లు ఏర్పాటు చేసి మండపాల నిర్వాహకులతో మాట్లాడాలన్నారు. ఆదేవిధంగా జిల్లాలో ఎక్కువగా నేరాలు జరిగే ప్రాంతాల్లో హాట్‌స్పాట్‌లను ఏర్పాటు చేసి అదునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి క్రైమ్ మ్యాపింగ్ తయారు చేసి అక్కడ నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను తెలిపారు. అలాగే గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, ఏఏ అంశాలు కోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలన్నారు. పెండింగ్ కేసులు త్వరగా చేదించాలనీ, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలని, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలన్నారు. క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్, విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేస్తూ వారి పనితనాన్ని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి సిసి కెమెరాల ఆవశ్యకత గురించి గ్రామాలలో పట్టణాలలో ఆయా గ్రామాల పోలీస్ అధికారులు సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, తూప్రాన్ డీఎస్పీ వెంకటరెడ్డి, మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనివాస్ భార్యకు ఆర్థికసాయం

**రామాయంపేట, ఆగస్టు 20 (ప్రజా సర్వం) :**

మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో స్వీపర్‌గా విధులు నిర్వహిస్తున్న చాకలి మణెమ్మ భర్త శ్రీనివాస్ మృతి చెందడంతో పోలీస్ సిబ్బంది ఆ కుటుంబానికి అండగా నిలిచారు. అనారోగ్యంతో మృతి చెందిన శ్రీనివాస్ మృతికి సంతాపం తెలుపుతూ పోలీస్ సిబ్బంది ఆర్థికసాయాన్ని అందజేశారు. మంగళవారం మణెమ్మ ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించారు. రూ.20వేలు ఆర్థికసాయం అందజేసి అండగా నిలిచారు.



## ఐక్యతతోనే హక్కులు సాధన సాధ్యం

**మహాసభ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు బండ నారాయణ**

**మెదక్, ఆగస్టు 20 (ప్రజా స్వరం) :**

మెదక్ మున్నూరు కాపు సమాజం, కులబాంధవుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమవుతుందని మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు బండ నారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ నిధులు, కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రతి ఏటా రాష్ట్ర బడ్జెట్‌లో రూ.3వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలని కోరారు. రాష్ట్రంలో 24 శాతం ఉన్న మున్నూరు కాపులకు రెండు మంత్రి పదవులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మౌన దీక్ష చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, జిల్లా నాయకులు మహిపాల్, కోఆర్డినేటర్ వీర్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు గట్టేష్, మల్లేశం, ప్రసాద్, విజయ్, రాజు, అశోక్, అనిల్, శేఖర్, యువక మండలి సభ్యులు వినోద్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



## దేశాన్ని శాసిస్తానన్న కేసీఆర్.. ఫామ్ హౌస్‌కే పరిమితం

**మెదక్ ఎంపీ రఘునందన్‌రావు**

**రామాయంపేట, ఆగస్టు 20 (ప్రజా సర్వం) :**

బీఆర్ఎస్ పార్టీ మునిగిపోయే నావా అని దాంతో బీజేపీ జతకట్టే పరిస్థితి లేదని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 100శాతం రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు. దేశాన్ని శాసిస్తామని ప్రకటించిన కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారన్నారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటరు కృతజ్ఞత సభలో ఎంపీ రఘునందన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునందన్‌ను పలువురు రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టినా ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేదని ఆయన విమర్శించారు. ఒక్క ఎంపీ టికెట్ గెలుచుకొని బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ ఎలా జతకడుతుందని ప్రశ్నించారు. కేసీఆర్ అహంకార పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడారని, అదే దారిలో నడుస్తున్న రేవంత్‌రెడ్డి పార్టీని సైతం ప్రజలు చరమగీతం పాడుతారని హెచ్చరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో బీజేపీ జెండా ఎగురవేసే విధంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. రేవంత్‌రెడ్డికి పాలనపై పట్టు రావడంలేదని, రుణమాఫీ విషయంలో మంత్రులు ఒక తరహా, ముఖ్యమంత్రి మరో తరహాలో మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. 100శాతం రుణమాఫీ జరిగే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## రాఖీ కట్టనివ్వని అధికారులను సస్పెండ్ చేయాలి

**తపస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఎల్లం**

**మెదక్ ఆగస్టు 20 (ప్రజా స్వరం) :**

రాఖీ కట్టడానికి అనుమతించని అధికారులను సస్పెండ్ చేయాలని తపాస్ జిల్లా అధ్యక్షుడు జీడి ఎల్లం అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్న చెల్లెల అనుబంధంగా భావించే రక్షాబంధన్ రోజు గురుకుల పాఠశాలలను నడపాలని ఉన్నతాధికారుల ఆదేశించారన్నారు. ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న దాసరి అశ్విక, సహస్రాలకు రాఖీ కట్టడానికి వెళ్లిన జితేంద్రను తండ్రిని అనుమతించని లేదని, అదే విధంగా సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం, బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకులలో రాఖీ కట్టడానికి అనుమతి లేదన్నారు. ఈ విధంగా అధికారులు ప్రవర్తించడం సరికాదని, వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శులు చల్లా లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి, తపస్ బాధ్యులు గోపాల్, ప్రవీణ్, సంతోష్, మల్లారెడ్డి, ఉమ్లానాయక్ పాల్గొన్నారు.




## ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తించాలి

**మెదక్, ఆగస్టు 20 (ప్రజా స్వరం) :**

తమ గ్రామాన్ని కూచన్‌పల్లి గ్రామ పంచాయతీ నుండి వేరు చేసి ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని దేవుని కూచన్‌పల్లి గ్రామస్తులు మంగళవారం జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి హవేలీ ఘనపూర్ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని ఆయా అధికారులు సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో భాస్కర్, నాగమల్లయ్య, యాగగిరి, గౌతమ్, అశోక్, రమేష్, భిక్షపతి, నవీన్ వెంకట్, నర్సింహులు, కుమార్, పవన్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక టీమ్‌లు


**జిల్లా కలెక్టర్ ప్రతి జైన్**

**వికారాబాద్, ఆగస్టు 20 (ప్రజా స్వరం) :**

వికారాబాద్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్, దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు టీం మెంబర్‌లను ఏర్పాటు చేశామని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వెరిఫికేషన్‌పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తునట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో మున్సిపల్ కమిషనర్లు, ఆర్ఐలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతి జైన్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వెరిఫికేషన్ టీం మెంబర్లు యాప్ ద్వారా ఏ విధంగా వెరిఫికేషన్ చేయాలనే విధానాన్ని పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. వెరిఫికేషన్ మెంబర్లు రేపటి నుండి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రారంభించాలని ఆదేశించారు. వెరిఫై చేసిన రిపోర్ట్‌ను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అనతరైజేడ్‌గా చేసిన లే అవుట్స్‌లోని ప్లాట్లలో రేగులరైసేషన్ చేసేందుకు మున్సిపాలిటీ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల సమన్వయంతో పని చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సుదీర్, లింగ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహమ్మద్, విక్రం సింహారెడ్డి, బలరాంనాయక్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరు జాబితాలో చేర్చాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**



**వికారాబాద్, ఆగస్టు 20 (ప్రజాస్వరం) :**

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరును నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో నుండి డీఎల్ఎంటీలు, ఏఎల్ఏంటీలకు ఏర్పాటు చేసిన ట్రైనింగ్ కార్యక్రమంలో మాట్లాడుతూ జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ 2025 కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించాలన్నారు. అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ ఓటరు ధృవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు 100 శాతం వెరిఫికేషన్, పోలింగ్ స్టేషన్ మార్పు అవసరం ఉంటే చేయాలన్నారు. అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 28 వరకు జనవరి ఒకటి 2025 ప్రామాణికంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ముసాయిదా జాబితాన్ని రూపొందించాలన్నారు. మరణించిన ఓటర్ల వివరాలను, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటర్ జాబితా నుంచి ఫారం 7 ద్వారా తొలగించాలన్నారు. అలాగే ఫారం 6, 6ఏ, 6 బి గురించి వివరించారు. ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అదేవిధంగా ఓటర్ కార్డు పై ఉన్న పొరపాట్లు పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవో వాసుచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**వికారాబాద్, ఆగస్టు 20 (ప్రజాస్వరం) :**

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలోని మేథావులు, సీనియర్ సిటిజన్స్‌తో కన్సల్టేషన్ వర్క్ షాప్ నిర్వహించి రెవెన్యూ యాక్ట్‌పై అభిప్రాయాలు సేకరించాలని, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో భారీ, అతి భారీ వర్షాలు, ధరణిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భగా వికారాబాద్ కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి అదనపు కలెక్టర్లు సుదీర్, లింగ్యా నాయక్ , సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రానున్న ఐదు రోజుల్లో అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున కలెక్టర్లు, జిల్లా అధికారులందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు, పాఠశాలల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే రెవెన్యూ యాక్ట్‌పై రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో 23, 24వ తేదీల్లో జిల్లా స్థాయిలో మేథావులు, సీనియర్ సిటిజన్స్, సీనియర్ అధికారులతో కన్సల్టేషన్ వర్క్ షాప్ ను నిర్వహించి, వారి అభిప్రాయాలను సేకరించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తులు అధిక శాతం పెండింగ్లో ఉన్నాయని, వాటిని పరిశీలించి అర్హత గల దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఆమోదించాలన్నారు. ప్రత్యేక బృందాలను నియమించి రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, సంబంధిత సిబ్బంది ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి, సరైన వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

రెవెన్యూ, ఎల్ఆర్ఎస్ లకు సంబంధించి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా అధికార యంత్రాంగమంతా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్‌పై ఆర్ఐలు, ఎంపీఓలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని, ఈ నెల 23వ తేదీన మేథావులు, తహశీల్దార్‌లు, ఆర్డీవోలు, సీనియర్ అధికారులతో రెవెన్యూ యాక్ట్ పై కన్సల్టేషన్ వర్క్ షాప్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ధరణి దరఖాస్తుల్లో వివిధ మాడ్యూల్స్‌లలో పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వికారాబాద్, తాండూర్ ఆర్డీవోలు వాసు చంద్ర, శ్రీనివాస్, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ సంజీవరెడ్డి, ఇరిగేషన్ ఈఈ సుందర్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

